# MEGA MEDICAL CAMP

## (IN ASSOCIATION WITH RAMESH HOSPITALS, VIJAYAWADA)

## ORGANIZED BY: NATIONAL SERVICE SCHEME

## 24TH NOVEMBER, 2021

A mega medical camp was organized by the NSS Units of our college on 24th Nov 2021 in the college campus, in collaboration with Ramesh Hospitals, Vijayawada. The Medical Camp was inaugurated by the President Sri T. Seshiah & Secretary & Correspondent Sri T. Srinivasu. He said that everyone should raise awareness on health issues and stay away from diseases. Sri T. Seshaiah said that the eating habits have to completely change due to the changing lifestyle. Physical activity is completely reduced. As a result, the immune system of the people is weakened and many diseases surround them. He also suggested to take nutritious food with regular exercise. The Medical Camp was organized for the benefit of college staff and students. The Secretary & Correspondent Sri T. Srinivasu said that the college is playing a vital role in the social service activities by NSS Units.

The management of Ramesh Hospitals thanked the medical staff for their Service. They congratulated the NSS Units for organizing the camp. The event was presided over by the College Principal Dr. V. Narayana Rao. Vice-Principals Sri P.L.Ramesh, Sri T. Vijaya Babu, NSS Programme Officers Sri V. Seshagiri Rao, Sri J. Panduranga Rao and Sri D Pavan Kumar. Doctors Dr. Sukanya, Dr. Rakesh Boppa, Dr. Prashant, Dr. Shiva and others participated.



**Inauguration of Medical Camp by Sri T. Seshaiah, President, KBN College Committee**




to shine like a Sun.
like a Sun.



*Newspaper Clippings*

# అవగాహనతో వ్యాధులు దూరం

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని కేబీఎన్ కళాశాల అధ్యక్షుడు తొమ్మండ్రు శేషయ్య తెలిపారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రమేష్ హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపును ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషయ్య, కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసుతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శేషయ్య మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి కారణంగా ఆహార అలవాట్లు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. శారీరక శ్రమ పూర్తిగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. తత్ఫలితంగా ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి దిగజారిపోయిందని తెలిపారు. దానివలన అనేక వ్యాధులు చుట్టుముట్టుతున్నాయని చెప్పారు. నిత్యం వ్యాయమం చేయటంతో పాటు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సామాజిక సేవా కార్యక్రమాల్లో చక్కని



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పాత్ర పోషిస్తుందన్నారు. రమేష్ హాస్పిటల్స్ యజమాన్యం ఇతర వైద్యశాలల నుంచి వచ్చిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, టి.విజయబాబు, పాల్గొనగా ప్రొగ్రామ్ ఆఫీసర్లు వీఎస్‌రావు, జె. పాండురంగారావు, పవన్‌కుమార్ శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు డాక్టర్ సుకన్య, డాక్టర్ రాకేష్ బొప్పా, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి అమరావతి
Thu, 25 November 2021
https://epaper.sakshi.com/c/64558210

# ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

• తొమ్మండ్రు శేషయ్య

విజయవాడ కల్చరల్, నవంబర్ 24 (ప్రభన్యూస్): ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల అధ్యక్షులు తొమ్మండ్రు శేషయ్య అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రమేష్ హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపును ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు తొమ్మండ్రు శేషయ్య కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసుతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శేషయ్య మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి కారణంగా ఆహార అలవాట్లు పూర్తిగా మారిపోయాయన్నారు. శరీరక శ్రమ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. తత్ఫలితంగా ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

దిగజారిపోయిందన్నారు. దానివలన అనేక వ్యాధులు చుట్టుముట్టుతున్నాయని చెప్పారు. ఈ నేపధ్యంలో ప్రతి ఒక్కరూ జీవనశైలిలో మార్పు తీసుకురావాలన్నారు. నిత్యం వ్యాయమం చేయటంతో పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకొని వాటికి దూరంగా ఉండే విధంగా జీవనాన్ని కొనసాగించాలన్నారు. తమ కళాశాల సిబ్బంది, విద్యార్థుల సౌకర్యార్థం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సామాజికసేవా కార్యక్రమాల్లో చక్కని పాత్ర పోషిస్తుందన్నారు. రమేష్ హాస్పిటల్స్ యజమాన్యం ఇతర వైద్యశాలల నుంచి వచ్చిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శిబిరాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాలను అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, టీ విజయబాబు, పాల్గొనగా ప్రొగ్రామ్ ఆఫీసర్లు వీఎస్‌రావు, జే పాండురంగారావు, పవన్‌కుమార్ శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు డాక్టర్ సుకన్య, డాక్టర్ రాకేష్ బొప్పా, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ
Thu, 25 November 2021
https://epaper.prabhanews.com/c/64558255

ఘనవాళులు సమర్పించారు.



మెగా మెడికల్ క్యాంప్‌లో
కళాశాల అధ్యక్షుడు శేషయ్య

## మెరుగైన జీవనశైలితో మంచి ఆరోగ్యం

**కేబీఎన్ కళాశాల అధ్యక్షుడు తొమ్మండ్రు శేషయ్య**

**వన్‌టౌన్, నవంబరు 24 :** మెరుగైన జీవనశైలితో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని కేబీఎన్ కళాశాల అధ్యక్షుడు తొమ్మండ్రు శేషయ్య అన్నారు. కళాశాలలో బుధవారం రమేష్ ఆసుపత్రుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ, జీవనశైలిలో మార్పులు తెచ్చుకోవాలన్నారు. వ్యాయామం చేయడం, పోషకాహారం తీసుకోవడం అలవాటుగా మారాలన్నారు. కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మెడికల్ క్యాంప్‌కు వచ్చిన వైద్యసిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ విభాగాన్ని అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, టి. విజయబాబు, ప్రోగ్రాం అధికారులు వి.ఎస్ రావు, జే.పాండురంగారావు, పవన్‌కుమార్, డాక్టర్ సుకన్య, డాక్టర్ రాకేష్ బొప్పా, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.

---

**గురువారం 25 నవంబర్ 2021**



## ఆరోగ్య సమస్యలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

### కాకరపర్తి భావనారాయణ కళాశాల అధ్యక్షులు తొమ్మండ్రు శేషయ్య

**విజయవాడ పశ్చిమ నవంబరు24:-(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల అధ్యక్షులు తొమ్మండ్రు శేషయ్య అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రమేష్ హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపును ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు తొమ్మండ్రు శేషయ్య కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసుతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శేషయ్య మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి కారణంగా ఆహార అలవాట్లు పూర్తిగా మారిపోయాయన్నారు. శరీరక శ్రమ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. తత్ఫలితంగా ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి దిగజారిపోయిందన్నారు. దానివలన అనేక వ్యాధులు



చుట్టుముట్టుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జీవనశైలిలో మార్పు తీసుకురావాలన్నారు. నిత్యం వ్యాయమం చేయటంతో పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకొని వాటికి దూరంగా ఉండే విధంగా జీవనాన్ని కొనసాగించాలన్నారు. తమ కళాశాల సిబ్బంది, విద్యార్థుల సౌకర్యార్థం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సామాజిక సేవా కార్యక్రమాల్లో చక్కని పాత్ర పోషిస్తుందన్నారు. రమేష్ హాస్పిటల్స్ యజమాన్యం ఇతర వైద్యశాలల నుంచి వచ్చిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శిబిరాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాలను అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, టీ విజయబాబు, పాల్గొనగా ప్రొగ్రామ్ ఆఫీసర్లు వీఎస్‌రావు, జే పాండురంగారావు, పవన్‌కుమార్ శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు డాక్టర్ సుకన్య, డాక్టర్ రాకేష్ బొప్పా, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.

---

ఈనాడు
epaper.eenadu.net

## ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరి



రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ఆరోగ్యంపై అవగాహన పెంచుకున్నప్పుడే అనారోగ్యంగా దూరంగా ఉండవచ్చని కేబీఎన్ కళాశాల అధ్యక్షులు టి.శేషయ్య అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రమేష్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. శారీరక శ్రమ తగ్గడం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతోందన్నారు. అనంతరం గుండె సంబంధిత వ్యాధులకు, మధుమేహం, రక్తపోటు, రక్త నమూనా పరీక్షలు, ఎముకల సాంద్రత పరీక్షలు ఈసీజీ నిర్వహించారు. అకిరా కంటి ఆసుపత్రి వైద్యులు నేత్ర, ధూహిత మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు దంత పరీక్షలు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాస్, కోశాధికారి అన్నం రామకృష్ణారావు, ప్రిన్సిపల్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్స్ పీఎల్.రమేష్, టి.విజయబాబు, వైద్యులు సుకన్య, ప్రశాంత్, బొప్పా రాకేష్‌శశిధర్, రాకేష్, శివ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Date : 25/11/2021 EditionName : ANDHRA PRADESH( AMARAVATI. ) PageNo : 04